క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

హుడాకాంప్లెక్స్: మరమ్మతుల కారణంగా బుధవారం 11కేవీ మమతానగర్ ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సరూర్‌నగర్ డివిజినల్ ఇంజినీర్ కె.రామకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని వినియోగదారులు సహకరించాలని కోరారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూం

హుడాకాంప్లెక్స్: సరూర్‌నగర్ సర్కిల్ పరిధిలో నెలకొన్న విద్యుత్ సమస్యల పరిష్కారానికై సర్కిల్ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు ఎస్ఈ పి.కరుణాకర్‌బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సరఫరాలో నెలకొన్న సమస్యలను నేరుగా 7901679095 నెంబర్‌కు సమాచారం అందిస్తే సమస్యను పరిష్కరిస్తామన్నారు. వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మాణిక్‌రావు ఠాక్రేకు ఘన స్వాగతం పలుకుదాం

కాంగ్రెస్ శ్రేణులకు మేయర్ పారిజాత పిలుపు

బడంగ్‌పేట్: టీపీసీసీ నూతన ఇన్‌చార్జిగా నియమితులైన మాణిక్‌రావు ఠాక్రే బుధవారం మొదటిసారిగా తెలంగాణకు వస్తున్నారు. ఈ నేపథ్యంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట కార్పొరేషన్ మేయర్ పారిజాత ఆధ్వర్యంలో శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో మాణిక్ ఠాక్రేకు ఘన స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. నియోజకవర్గంలోని కాంగ్రెస్ ముఖ్య నాయకులు, మండల, డివిజన్ల అధ్యక్షులు, మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు , ఏ బ్లాక్, బీ బ్లాక్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, ఎస్సీసెల్, బీసీసెల్, ఎస్టీసెల్ అధ్యక్షులు, మహిళా సంఘాల అధ్యక్షులు తప్పనిసరిగా హాజరవ్వాలని మేయర్ పారిజాత పిలుపునిచ్చారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు రాంరెడ్డి

బడంగ్‌పేట్: అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందేలా చూడాలని బీఆర్ఎస్ కార్పొరేషన్ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి అన్నారు. మంగళవారం కార్పొరేషన్ పరిధిలోని పెద్దబావి మల్లారెడ్డి గార్డెన్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని కార్పొరేషన్ పరిధిలతో 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరు వినియోగించుకునేలా చూడాలన్నారు. కొత్తగా ఓటరుకు దరఖాస్తు చేసుకున్న వారందరికి ఓటుహక్కు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. బీఆర్ఎస్ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించే బాధ్యత బీఆర్ఎస్ ప్రతినిధులపై ఉందన్నారు. నియోజకవర్గంలో విద్యాశాఖమంత్రి సబితారెడ్డికి అండగా ఉందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం



సుధాకర్ (ఫైల్)

హస్తినాపురం: ఇంటి నుంచి బయటికి వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన ఘటన వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన ప్రకారం.. హస్తినాపురం నాగార్జున కాలనీలో నివసిస్తున్న మొలుగు సుధాకర్(47) బీఎన్‌రెడ్డినగర్‌లోని సెలూన్‌లో పని చేస్తున్నాడు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న సుధాకర్ గత నెల 28న డబ్బుల కోసం నల్లకుంటలో బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కంగారుపడ్డ కుటుంబసభ్యులు సుధాకర్ ఆచూకీ కోసం బంధువులు, స్నేహితుల వద్ద వెతికినా ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశా రు. సుధాకర్ భార్య అరుణ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శతమర్కటం.. పితలాటకం

వానర చేష్టలతో పల్లె, పట్నం హడలెత్తిపోతున్నాయి. ఇళ్లు, దుకాణాలు, పంటలను నాశనం చేస్తూ బీభత్సం సృష్టిస్తున్నాయి. వీటి చేష్టలతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

- మహిళలు, చిన్నారులపై దాడులు చేస్తున్న కోతులు
- ఇబ్బంది పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు



కందుకూరు: మర్కటాల(కోతుల) విచ్చల విడి సంచారంతో జనం అవస్థలు పడుతున్నారు. ఇళ్లు, దేవాలయాలు ఎక్కడ చూసినా కోతుల స్వైరవిహారంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఒంటరిగా వెళ్తున్న మహిళలు, చిన్నారులపై దాడులు చేస్తూ గాయపరుస్తున్నాయి. ఇళ్లల్లోకి వెళ్లి వస్తువులను చిందరవందరగా పడేస్తున్నాయి. సంబంధిత అధికారులు మాత్రం తమకు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇది మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఉన్న సమస్య.

మహిళలపై దాడులు

అడవుల నుంచి వచ్చిన కోతులు కందుకూరు, కందుకూరు చౌరస్తా, కొత్తగూడ, రాచులూరు, చీమలవానికుంట, తిమ్మాపూర్, లేమూరు, మాలగూడ, సాయిరెడ్డిగూడ తదితర గ్రామాల్లోకి పెద్ద ఎత్తున వచ్చి సంచరిస్తున్నాయి. ఇళ్లు, కార్యాలయాలు, దేవాలయాలు, రోడ్లు ఎక్కడ పడితే అక్కడే సంచరిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. మరోపక్క ఇళ్లపై తిరుగుతూ మహిళలపై దాడులకు పాల్పడుతున్నాయి. ఇప్పటికే పలువురు గాయాలపాలైన సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఒంటరిగా చిన్నారులను బయటకు పంపించలేక హడలిపోవాల్సిన పరిస్థితి నెలకొంది. సంబంధిత అధికారులు స్పందించి కోతులను పట్టుకుని అడవుల్లోకి తరలించాలని పలువురు కోరుతున్నారు.

అడవులకు తరలించాలి



కోతులు ఇళ్లల్లోకి, ఇళ్లపైకి వచ్చి భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. అవి మీదకు రావడంతో భయంతో పక్కకు వెళ్లే క్రమంలో కిందపడటంతో నా చెయ్యి విరిగింది. వాటిని పట్టుకుని అడవుల్లోకి తరలించాలి. – కలమ్మ, కందుకూరు

ఇబ్బందిగా ఉంది



గ్రామంలో రెండేళ్లుగా కోతులు ఇబ్బంది పెడుతున్నాయి. తినుబండారాలు షాపుల నుంచి తీసుకెళ్లే సమయాల్లో మనుషుల మీదకు దాడి చేస్తున్నాయి. వాటిని తరలించేలా చూడాలి. – నర్సింహ, రాచులూరు

అధికారులతో మాట్లాడుతాం



కోతుల సంచారం అధికంగా ఉన్న విషయం మా దృష్టికి వచ్చింది. ఈ విషయమై అటవీ శాఖ అధికారులతో మాట్లాడతాం. వారితో మాట్లాడిన తర్వాత ఏం చర్యలు తీసుకోవాలనేది నిర్ణయం తీసుకుంటాం. – విజయలక్ష్మి, ఎంపీఓ, కందుకూరు

ఓటమి.. విజయానికి మెట్టు

డీఈఓ సుశీందర్‌రావు



మాట్లాడుతున్న డీఈఓ సుశీందర్‌రావు

దిల్‌సుఖ్‌నగర్: ఓటమి విజయానికి మెట్టు అని డీఈఓ పి.సుశీందర్‌రావు అన్నారు. సోమవారం రాత్రి హైదరాబాద్ నాంపల్లిలోని తెలుగు లలితా కళాతోరణంలో 'రవీంద్ర దర్పన్ 2022–23' పేరుతో రవీంద్రభారతి స్కూల్స్ దిల్‌సుఖ్‌నగర్, ఐఎస్ సదన్, సంతోశ్‌నగర్, కర్మన్‌ఘాట్ జెడ్పీ రోడ్ బ్రాంచ్‌ల వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఈఓ మాట్లాడుతూ.. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థులను చదువుల్లో ప్రోత్సహిస్తూనే.. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాలని సూచించారు. సైంటిస్టులు ఎన్నో ఓటముల తర్వాతే తాము అనుకున్నది సాధించారని విద్యార్థులకు చెప్పారు. కరోనా తర్వాత విద్యార్థుల పెంపకం తల్లిదండ్రులకు కష్టతరంగా మారిందన్నారు. విద్యార్థులు మొబైల్ ఫోన్స్ విడవకపోవడం ఆందోళన కరమన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులతో స్నేహపూరితంగా మెలిగితేనే వారికి తల్లిదండ్రులపై నమ్మకం, విశ్వాసం ఉంటుందన్నారు. వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జోనల్ ఇన్‌చార్జి బాబూరావు, డీన్ జ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న రఘురాంనేత, తదితరులు

మీర్‌పేట: గాయత్రినగర్ జిల్లెలగూడ పద్మశాలి సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం సంఘం జిల్లా అధ్యక్షుడు బొమ్మ రఘురాం నేత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పద్మశాలీలంతా ఐకమత్యంగా ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ మీర్‌పేట ప్రధాన కార్యదర్శి గాజుల మధు, విశ్రాంత కలెక్టర్ సతీశ్‌చంద్ర నేత, సీఐ మల్లికార్జున్ నేత, సంఘం గౌరవ అధ్యక్షుడు గాజుల శ్రీహరి నేత, మాకం సుధాకర్ నేత, సంఘం ఉపాధ్యక్షుడు శ్రీరాం యాదగిరి నేత, గాజుల సుకన్య తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు క్రీడా సామగ్రి వితరణ

కందుకూరు: తమ తండ్రి జ్ఞాపకార్థం ప్రతీ సంవత్సరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మండల కేంద్రానికి చెందిన రాఘవేంద్ర మెడికల్ షాపు, హేమా స్టేషనరీ షాపుల నిర్వాహకులు కుంచకూరి వెంకటేశ్వర్లుగుప్తా, సత్యనారాయణగుప్తా అన్నారు. మంగళవారం వారు తమ తండ్రి జనార్థన్‌గుప్తా జ్ఞాపకార్థం కొత్తగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు క్రీడా సామగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉమాదేవి, తెలంగాణ హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆంజనేయులు, ప్రధానకార్యదర్శి జంగారెడ్డి, ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కందటి శ్రీరాము, టౌన్ కార్యదర్శి సాయికిరణ్, ప్రకృతి కుటీర్ ఆశ్రమ నిర్వాహకుడు చిన్మాయనంద స్వామీజీ, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన తప్పనిసరి

జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి శ్రీదేవి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న శ్రీదేవి

మీర్‌పేట: ప్రతీ ఒక్క విద్యార్థి చట్టాలు, న్యాయ వ్యవస్థపై అవగాహన తప్పక ఉండాలని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎ.శ్రీదేవి అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం మీర్‌పేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి శ్రీదేవి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. యాసిడ్ దాడుల బాధితులకు చట్టపరంగా అందే సేవలు, పోక్సో చట్టం, మందుల దుర్వినియోగం, న్యాయ సేవాధికార సంస్థ సేవలు, న్యాయ సహాయం (ఉచిత లాయర్), ప్రభుత్వం బాధితులకు అందించే పరిహారం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి.సైదులు పాల్గొన్నారు.

ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం

నోటీసులు అందజేసిన మున్సిపల్ సిబ్బంది



ట్రేడ్ లైసెన్సు లేని యజమానికి నోటీసు అందజేస్తున్న సిబ్బంది

మీర్‌పేట: ట్రేడ్ లైసెన్సులు పొందకుండా వ్యాపారాలు నిర్వహించడం మున్సిపల్ చట్టం ప్రకారం నేరమని మీర్‌పేట కార్పొరేషన్ కమిషనర్ సీహెచ్.నాగేశ్వర్ అన్నారు. 2022–23 ఆర్థిక సంవత్సరం చివరి దశకు వచ్చినప్పటికీ వ్యాపారులు లైసెన్సులు పొందకుండా వ్యాపారాలు నిర్వహిస్తున్నారన్నారు. ఈ నెల 9 నుంచి ఫిబ్రవరి 2వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని ఇందుకోసం సిబ్బందిని 8 బృందాలుగా ఏర్పాటు చేసినట్లు కమిషనర్ తెలిపారు. స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా మంగళవారం సి బ్బంది కార్పొరేషన్‌లోని ప్రతీ షాప్‌కు వెళ్లి ట్రేడ్ లైసెన్సులు తీసుకోవాలని సూచించడం, లైసెన్సులు లేని వారికి డిమాండ్ నోటీసు ఇచ్చి లైసె న్స్ లేకుంటే కలిగే ఇబ్బందులను వివరించారు. వ్యాపారులంతా తప్పనిసరిగా ట్రేడ్ లైసె న్సులు పొంది కార్పొరేషన్ అభివృద్ధికి తోడ్పడాలని కమిషనర్ నాగేశ్వర్ సూచించారు.

ఎమ్మార్పీఎస్ జాతీయ మహాసభకు తరలిన నాయకులు

మహేశ్వరం: కర్ణాటక రాష్ట్రం బెంగళూర్‌లో గురువారం నిర్వహించనున్న ఎమ్మార్పీఎస్ జాతీయ మహాసభలకు బుధవారం మహేశ్వరం నుంచి ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును శీతాకాల సమావేశంలో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తామని ఎంఎస్‌పీ జిల్లా కో ఇన్‌చార్జి బక్కని రవి మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ సురేశ్ మాదిగ, నాయకులు పెంటనోళ్ల రవి కుమార్, ఎర్ర నవీన్ కుమార్ మాదిగ, పెయ్యాల శేఖర్, గడ్డం జంగయ్య, నర్సింహ తదితర నాయకులు మహాసభలకు తరలివెళ్లారు.

పండుగలు సంస్కృతికి ప్రతిబింబం



హుడాకాంప్లెక్స్: ప్రథమ బహుమతి అందుకుంటున్న సంధ్య



మీర్‌పేట: రవళికి నగదు బహుమతి అందజేస్తున్న కార్పొరేటర్ శివపార్వతి

హుడాకాంప్లెక్స్: భారతీయ పండుగలు హిందూ సంస్కృతికి ప్రతిబింబంగా ఉంటాయని సరూర్‌నగర్ డాక్టర్స్ కాలనీ ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాస్‌రావు అన్నారు. మంగళవారం శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో కాలనీ కమ్యూనిటీహాల్‌లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ సంవత్సరం సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలను నిర్వహించి పోటీల్లో గెలిచిన మహిళలకు బహుమతులు అందజేస్తామన్నారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి సంధ్య, రెండవ బహుమతి రాణి, మూడవ బహుమతి అంబికకు అందజేశారు. అనంతరం రాణి, హుమెర, సరిత, మమతలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ ఉపాధ్యక్షులు వన్నడి శ్రీనివాస్, జనార్థన్‌రెడ్డి, సరిత, మమత, నిత్య, రమా, వాణి, లక్ష్మి, శిరీష, ప్రవీణ్, రజినీ తదితరులు పాల్గొన్నారు.

నందిహిల్స్‌లో ముగ్గుల పోటీలు

మీర్‌పేట: పండుగలను కలిసికట్టుగా నిర్వహించుకోవడం అభినందనీయమని 9వ డివిజన్ కార్పొరేటర్ పెండ్యాల శివపార్వతి అన్నారు. సంక్రాంతి సందర్భంగా నందిహిల్స్ ఫేజ్–2 రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.సిద్దప్ప ఆధ్వర్యంలో మంగళవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ ఉత్తమ ముగ్గులను ఎంపిక చేశారు. అనంతరం ఆమె రవళికి మొదటి బహుమతిగా రూ.3వేలు, జి.సరోజినికి ద్వితీయ బహుమతిగా రూ.2వేలు, సరోజకు తృతీయ బహుమతిగా రూ.వెయ్యి నగదు అందజేశారు. అనంతరం పోటీల్లో పాల్గొన్న వారందరికీ ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నర్సింహ, కాలనీవాసులు హనుమంత్‌రెడ్డి, బి.యాదగిరిరెడ్డి, అంతయ్య, లింగారెడ్డి, రమేష్‌గుప్తా, గోపాల్, విక్కీసాగర్, రఘునాథ్‌రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

జయచంద్రారెడ్డి ట్రస్ట్ చైర్‌పర్సన్ దేవిరెడ్డి కమలారెడ్డి

వనస్థలిపురం: సంక్రాంతి పండుగ సందర్భంగా వనస్థలిపురం ప్రశాంత్‌నగర్ కాలనీలో మహిళా మండలి ఆధ్వర్యంలో మంగళవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో విజేతలకు జయచంద్రారెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ దేవిరెడ్డి కమలా సుధీర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహిళలు పురుషులకు ధీటుగా అన్ని రంగాల్లో రా ణించాలన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సి లర్ ఈశ్వరమ్మ యాదవ్, మహిళా మండలి అధ్యక్షురాలు బి.లక్ష్మీరెడ్డి, ఉపాధ్యక్షురాలు బి.సుకృత, కార్యదర్శి జె.వాణి, సంయుక్త కార్యదర్శి చంద్రకుమారి, కోశాధికారి పి.అరుణకుమారి, కార్యవర్గసభ్యులు అరుణ, రజని, రాజకుమారి, జయలక్ష్మి పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి స్నేహితుల సాయం

కందుకూరు: మృతి చెందిన స్నేహితుడి కుటుంబానికి పూర్వ విద్యార్థులు ఆర్థికసాయం అందజేసి అండగా నిలిచారు. మండల పరిధిలోని గుమ్మడవెల్లికి చెందిన కామటి జంగయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఈ నెల 6న మృతి చెందాడు. కాగా అతనితో పాటు ఆకులమైలారం జెడ్పీహెచ్ఎస్‌లో చదువుకున్న 2001–2002 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు, గుమ్మడవెల్లిలో 7వ తరగతి వరకు చదువుకున్న పూర్వ విద్యార్థులు కలిసి గతంలో వైద్యం కోసం రూ.50వేలు అందజేశారు. మరో రూ.90వేలు జమచేసి మంగళవారం కుటుంబ సభ్యులకు అందజేశారు.